RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి83 పేజీలు 04 శనివారం6సెప్టెంబర్ 2025



# హైదరాబాద్‌లో సీబీఐ డెరెక్టర్..

## కాళేశ్వరంపై విచారణ ప్రారంభం

మన సాక్షి గొంతుక డెస్క్ సీబీఐ డైరెక్టర్ ప్రవీద్ సూద్ హైదరాబాద్కు వచ్చారు. కోఠీ సీబీఐ కార్యాలయంలో అధికారులతో భేటీ అయ్యారు. మొత్తానికి కాళేశ్వరం ప్రాజెక్టు కేసు వ్యవహారం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వెళ్లినట్లే. ఇప్పటికే రాష్ట్ర హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా సెప్టెంబర్ 1న సీబీఐ డైరెక్టర్కు, కేంద్ర హెూంశాఖకు దీనికి సంబంధించిన నోటిఫికేషన్ కూడా పంపించారు. అయితే తాజాగా ప్రవీణ్ సూద్ రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.అయితే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపిన జస్టిస్ చంద్రఘోష్ నివేదిక ఆధారంగా పిటిషనర్ల(కేసీఆర్, హరీశ్రావు) చర్యలు చేపట్టవద్దని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. జస్టిస్ ఘోష్ రిపోర్ట్ను సీబీఐకి అప్పగించొద్దని పేర్కొంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇతర నివేదికలపై ఆధారపడొచ్చని స్పష్టం చేసింది.

# నూతన విద్యా విధానం కావాలి

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణకు నూతన విద్యా విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు.గత పదేళ్ల నుంచి విద్యా శాఖలో అనే సమస్యలు పెండింగ్లోనే ఉన్నాయని తెలిపారు. అందుకే తాను స్వయంగా విద్యా శాఖను దగ్గర పెట్టుకుని పర్యవేక్షిస్తున్నానని పేర్కొన్నారు. కొందరు విద్యా శాఖకు మంత్రిని నియమించాలని అంటున్నారని, విమర్శలకు తాను ఒక్కటే చెప్పాలని అనుకుంటున్నానని.. ఆ స్థానంలోకి ఎవరు వచ్చినా ఒత్తిడి తట్టుకోలేరని కామెంట్ చేశారు.



# కవిత నిర్వాకం వల్లే బీఆర్ఎస్‌కు రాజీనామా



మన సాక్షి గొంతుక డెస్క్ స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీఆర్ఎస్ నుంచి బయటికి రావడానికి కల్వకుంట్ల కవితనే కారణమంటూ ఆయన ఆరోపించారు.ఒక ముఖ్యమంత్రి కూతురు లిక్కర్ స్కాం చేయడం, జైలుకు వెళ్లడం బాధ కలిగించిందన్నారు

# స్థానిక ఎన్నికల కంటే రిజర్వేషన్లే ముఖ్యం



మన సాక్షి గొంతుక డెస్క్ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ను తీసుకొచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దాన్ని ఆమోదించకుండా తొక్కిపెట్టిందని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుకుంటే 24 గంటల్లో బీసీలకు రిజర్వేషన్లు దక్కుతాయని చెప్పారు. సెప్టెంబర్ 30లోపు హైకోర్టు స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిందనీ, అయితే కేంద్ర ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను హైకోర్టు దృష్టికి తీసుకెళతామని చెప్పారు. స్థానిక ఎన్నికల కంటే తమ పార్టీకి బీసీ రిజర్వేషన్లే ముఖ్యమన్నారు.

# రేవంతన్న బతుకమ్మ కానుక..



మన సాక్షి గొంతుక డెస్క్ పండుగ పూట ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం నింపే 'రేవంతన్న బతుకమ్మ కానుక' తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం శుక్రవారం ఎక్స్ వేదిక వెల్లడించింది. ఇందిరా మహిళా శక్తి చీరలు.. గౌరవం, సంతోషం, స్వాభిమానానికి ప్రతీక అని పేర్కొంది. ప్రతి మహిళకు రెండు నాణ్యమైన చీరలు, ఒక్కొక్కటి రూ. 800 విలువ గలవి అని తెలిపింది. సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ చేయనున్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆడబిడ్డల బతుకమ్మ వేడుకలకు కొత్త వెలుగు. 6000 మంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తూ చేనేత రంగాన్ని ప్రజా ప్రభుత్వం కాపాడుతోందని తెలిపింది.

# రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నా

మన సాక్షి గొంతుక డెస్క్ నాకు స్వార్థం ఉంది. ఉపాధ్యాయులు బాగా పనిచేస్తే తాను కూడా రెండోసారి సీఎం అవ్వాలని అనుకుంటున్నాను. అంతేగానీ నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటాను... మళ్లీ ముఖ్యమంత్రిగా చేయండి అని అడగటం లేదు. మీతో పాటే నేను కూడా కష్టపడతాను'అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు

# తెలంగాణకు జర్మనీ కంపెనీ..



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణను వైద్య రంగంలో మరింత అభివృద్ధి చెసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకు జర్మనీకి చెందిన ప్రసిద్ధ వైద్య పరికరాల తయారీ సంస్థ బెబిగ్ మెడికల్ తెలంగాణలో తన యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం నిదర్శనమన్నారు.బెబిగ్ మెడికల్ సంస్థ ఛైర్మన్, సీఈఓ జార్జ్ చాన్ నేతృత్వంలోని బృందం.. సీఎం రేవంత్‌ను ఆయన జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ భేటీలో సంస్థకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం రేవంత్ భరోసా ఇచ్చారు. తెలంగాణను అభివృద్ధిలో పరుగులు పెట్టించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.



## రాజు కాలనీ మిత్రమండలి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 5 బాలానగర్ ప్రాంతంలో గల రాజు కాలనీ మిత్ర మండలి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలానగర్ సీఐ నరసింహారాజు హాజరై మాట్లాడుతూ పోలీస్ సూచనలు పాటిస్తూ ఎటువంటి అల్లర్లు లేకుండా జాగ్రత్తగా నిర్వహించినటువంటి మిత్రమండలికి శు భాకాంక్షలు తెలియజేస్తున్నానని అలాగే ఆ భగవంతుని ఆశీస్సులతో అందరూ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండి మతాలకతీతంగా స్నేహపూర్వకంగా ఉండాలని ఎటువంటి అల్లర్లు లేకుండా శాంతి భద్రతతో కూడిన వాతావరణం కల్పించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. మిత్ర మండలికి ఆయన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ మల్లికార్జున్ సాయి వెంకటేష్ రాము యశ్వంత్ కిరణ్ అంజి తదితర కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని గణేష్ నిమజ్జన కార్యక్రమానికి భక్తిశ్రద్ధలతో తరలివెళ్లి నిమజ్జనం చేశారు.



## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుభారతీయ జనతా పార్టీ దేశం లో నిత్యావసర వస్తువుల పై జి ఎస్ టి భారాన్ని తగ్గిస్తూ సామాన్య ప్రజలకు స్వదేశీ వస్తూ వినియోగం తో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని ప్రధాని నరేంద్ర మోది అధ్యక్షతన జి.ఎస్.టి కమిటీ సమావేశం లో తగ్గింపూ ను హర్షం వ్యక్తం చేస్తూ ముస్తాబాద్ మండల కేంద్రం లో స్వామి వివేకానంద విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది

## స్మాల్ కేల్ ఇండస్ట్రీ ఓనర్స్ ఆధ్వర్యంలో గణపతిఉత్సవాలు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 5 హైదరాబాద్ బాలానగర్ గౌతమ్ నగర్ లో గల స్మాల్ కేల్ ఇండస్ట్రీస్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. మహా అన్నదానం నిర్వహించిన నిర్వాహకులు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన గణనాథుడి లడ్డు వేలం పాటలో భాగంగా మొదటి లడ్డు వినోద్ గౌడ్ ,99200 రూపాయలకు దక్కించుకోగా ఇందులో భాగంగా రెండోవ లడ్డు, బాల్ రెడ్డి 63000 దక్కించుకోవడం జరిగింది. వేలంపాటలో లడ్డు దక్కించుకున్న వినోద్ గౌడ్ బాల్ రెడ్డి నీ స్మాల్ కెల్ ఇండస్ట్రీ ఓనర్స్ ఘనంగా సన్మానించారు అనంతరం గణేష్ నిమజ్జన ఉత్సవానికి భక్తిశ్రద్ధలతో తరలి వెళ్లారు.

## కలెక్టర్ కార్యాలయ ముట్టడి జయప్రదం చేయండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 5 హైదరాబాద్ ఈనెల 8వ తేదీన వ్యవసాయ కార్మిక సంఘ సమస్యలు పరిష్కారం కోరుతూ జరగనున్న కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గత శాసనసభ ఎన్నికల సందర్భంగా నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఇప్పటికే ఎంతో ఆలస్యం జరిగిందని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 ఆత్మీయ భరోసా అందిస్తామని ప్రకటన చేసి ఉన్నారని కానీ ఇంతవరకు వారికి ఆత్మీయ భరోసా అందలేదని మునిసిపల్ కేంద్రాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తామని సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రకటించి ఉన్నారని ఇలా అనేక వాగ్దానాలు పెండింగ్లో ఉన్నాయని ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఉపాధి కూలీలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఉపాధి కూలీల కుటుంబాల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యా అందించాలని అలాగే ఉపాధి కూలీలకు ఆరోగ్య భరోసా కల్పించాలని సంవత్సరానికి ?200 రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయలు అందించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర పట్టణం స్థానిక శ్రీనిధి కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో కళాశాల చైర్మన్ వై అనిల్ కుమార్ నెహ్రూ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని సూచిస్తుంది. ఆయన గొప్ప ఉపాధ్యాయుడు,తత్వవేత్త మరియు భారతదేశ రెండవ రాష్ట్రపతి. ఉపాధ్యాయ దినోత్సవం మన ఉపాధ్యాయులు మరియు మార్గదర్శకులను గౌరవించడానికి అంకితం చేయబడింది. విద్యార్థులకు విద్య యొక్క ఆవశ్యకత ప్రాముఖ్యతను తెలియజేశారు. క్రమశిక్షణతో కూడిన విద్య పేదరికం దూరం చేయడమే కాకుండా సమాజంలో విలువలను తెచ్చిపెడుతుంది అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి రమేష్ మరియు డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బుచ్చిబాబు మరియు ఏవో సాంబ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## శుక్ర శనివారాల్లో నిమజ్జనం వేడుకలు

**చింతకుంట చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలించినజిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐ ఏ ఎస్జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐ పి ఎస్**

కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలో రెండు రోజులు మద్యం దుకాణాలు మూసివేత

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 05మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జిల్లా కేంద్రంలో రెండు రోజుల నిమజ్జనం..శుక్ర శనివారాల్లో నిమజ్జనం వేడుకలు జరగనున్నాయి...జిల్లావ్యాప్తంగా 340 మండపాలు ఏర్పాటు చేయగా..తొలి రోజు 120..రెండో రోజు 220 విగ్రహాలను నిమజ్జనం చేస్తారు..ఈ మేరకు చింతకుంట చెరువు వద్ద ఏర్పాటు చేస్తున్నారు ... కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలో రెండు రోజులు మద్యం దుకాణాలు మూసివేయనున్నారు.



## గణేశుని దర్శించుకొని ప్రత్యేక పూజలు

**చేసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం లోని పలు కార్పొరేషన్ ఏరియా వినాయక మండపంలోని వినాయకులను దర్శించుకుని కొబ్బరికాయ లు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## లింగారెడ్డిగూడెంలో 43 ఏళ్ల గణేష్ సంబరం



షాద్‌నగర్, సెప్టెంబర్ 06 (మన సాక్షి గొంతుక):లింగారెడ్డిగూడెం గ్రామంలో గత 43 ఏళ్లుగా గణపతి నవరాత్రి వేడుకలు ఊరంతా ఐక్యతతో ఘనంగా జరుగుతున్నాయి. ఒకే వినాయకుడిని ప్రతిష్ఠించి, గ్రామం మొత్తం ఏకతాటిపై నిలిచి ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. రెడ్డి సంఘం భవనంలో చల్లా సుదర్శన్ రెడ్డి, పెద్ద వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ సంప్రదాయం, ప్రస్తుతం అమరలింగేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో కొనసాగుతోంది. ఈ గ్రామం మాజీ ఎమ్మెల్యేలు భీష్వ కిష్ణయ్య, బక్కని నర్సింలు, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి వంటి నాయకులను అందించింది. అయినప్పటికీ, రాజకీయ భేదాలను పక్కనపెట్టి, వినాయక పూజల్లో గ్రామస్థులంతా ఒక్కటై పాల్గొంటారు. కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ మాట్లాడుతూ, “మా గ్రామంలో గణేష్ వేడుకలు డీజేలు, మైకులు లేకుండా కేవలం భజనలు, పూజలతోనే జరుగుతాయి. ఈ సంప్రదాయం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలి,” అని గర్వంగా చెప్పారు.



## భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాల

మన //సాక్షి /గొంతుక //గోదావరిఖని// రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్ మనాలి ఠాకూర్ గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి బప్పకు నైవేద్యం సమర్పించి, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాలు, అభివృద్ధి కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా శివాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళా సంఘాలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మనాలి ఠాకూర్ సత్కరించారు. ఆమె మాట్లాడుతూ గణనాథుడు విఘ్నాలను తొలగించి సమాజంలో ఐకమత్యం, సోదరభావం పెంపొందించేవారని, ఆయన కృపతో ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి నెలకొనాలని కోరుకున్నారు.



# వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో నవరాత్రుల వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ లో వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.నవరాత్రులు ప్రత్యేక పూజలు చేసి గణనాథుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు.వినాయక నవరాత్రి చివరి రోజులో బాగంగా కాలనీలోని చిన్నారులు గణేష్ మండపం వద్ద,వివిధ వేషాదరణ వేసి అందరినీ అలరించారు.చిన్నారులు వేసిన వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి.తొమ్మిది రోజులు స్వామివారికి వివిధ రకాల పూజలు,ప్రసాదాలు,నైవేద్యాలు సమర్పించారు.చిన్నలకు పెద్దలకు ఆట పోటీలు నిర్వహించారు.గెలుపొందిన వారికి కమిటీ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు.స్వామి వారి వద్ద ఉట్టి కార్యక్రమం నిర్వహించి గణనాథుడిని గంగమ్మ ఒడికి కాలనీవాసులు సాగనంపారు.

# ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం



షాద్‌నగర్, సెప్టెంబర్ 5 (మన సాక్షి గొంతుక):ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు%-%2025 కార్యక్రమం షాద్‌నగర్‌లో ఘనంగా జరిగింది. తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల నిర్వహణల సంఘం (టిఆర్‌ఎస్‌ఎంఏ) ఆధ్వర్యంలో సాయి రాజా కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది.పట్టణంలోని 46 పాఠశాలలకు చెందిన ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, హైస్కూల్ విభాగాల 180 మంది ఉపాధ్యాయులు ఉత్తమ



ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు.ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి టీ. మనోహర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక భూమిక వహిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలను జ్ఞానం, నీతి, విలువలతో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అమూల్యమని తెలిపారు.గౌరవ అతిథిగా పాల్గొన్న టాగోర్ హైస్కూల్ ప్రతినిధి, టిఆర్‌ఎస్‌ఎంఏ సీనియర్ సభ్యుడు ఎన్.కె. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ "తల్లిదండ్రులు జన్మనిస్తే, జీవితాన్ని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే" అని అభిప్రాయపడ్డారు.ప్రత్యేక అతిథిగా హాజరైన షాద్‌నగర్ ఇంగ్లీషు మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, టిఆర్‌ఎస్‌ఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వి.ఎన్. స్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయుని కీర్తి ఆయన విద్యార్థుల ద్వారా ప్రతిబింబించాలని అన్నారు. ఆధునిక శిక్షణా విధానాలు, మారుతున్న విద్యా అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, వంశీకృష్ణ, రఫత్ సుల్తానా, స్వాతి రెడ్డి, ఆనంద్, రిజ్వాన్, భీమ్ శంకర్, మధుసూదన్, యూసఫ్, రాజన్, సతీష్, కల్పన, సుధాకర్ రెడ్డి, వీరేష్, రాజు, రవి ప్రకాష్, పావని, నరేందర్, వెంకటరమణ, వెనిలా, ఆశిష్ బాబు, సాంకుట్టి, నవీన్ కుమార్, కవిత, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు

## : ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి





షాద్‌నగర్ :సెప్టెంబర్ 05(మన సాక్షి గొంతుక)"చిన్న పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు. చిన్నారులకు వైద్యం చేయడం అంటే దేశానికి సేవ చేసినట్టే" అని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డిఅన్నారు.షాద్‌నగర్ మహబూబ్‌నగర్ రోడ్డులో డాక్టర్ వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రఘు చిల్డ్రన్స్ హాస్పిటల్ గురువారం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ "మన పిల్లల భవిష్యత్తు బలపడాలంటే ఆరోగ్యకరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలి. అలాంటి ఉద్దేశంతోనే ఈ ఆసుపత్రిఏర్పాటుకావడంఆనందకరం"అంటూయాజమాన్యాన్నిఅభినందించారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బీఎస్ సుధీర్, జూపల్లి కౌసల్య శంకర్, మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ యువత అధ్యక్షుడు లంకల రాఘవేందర్, నాయకులు రాజు గౌడ్, గంధం ఆనంద్, రమణ, మల్చల మురళి, హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు



మన సాక్షి ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం తిరుమలగిరి సాగర్ మండలంలోని రంగుడ్ల గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల భాగంగా అన్నదాన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషకరం అదేవిధంగా ప్రతి భక్తులు కూడా భక్తిశ్రద్ధలతో నిమర్జనంలో ఎలాంటి అవాంతనీయ సంఘటనలు చోటుచేసుకోవడం చూసుకోవాలని చెప్పాడు అదేవిధంగా ప్రతి కమిటీ వారు అన్నదానాలు చేయడం చాలా సంతోషకరంగా ఉంది అనే చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీశాసనసభ్యులతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య మండల పార్టీ ఉపాధ్యక్షుడు మునగాల జానకి రాములు , బి ఆర్ ఎస్ గ్రామ పాలన అధ్యక్షుడు నల్లబోతు శంకర్ మాజీ ఎంపీటీసీ రవి మాజీ సర్పంచ్ దుర్గయ్య రవి రామలింగయ్య వెంకటయ్య చంటి సైదులు అదేవిధంగా గ్రామ యువకులు కోటేష్ మహేష్ స్వామి కృష్ణయ్య బలరాం శ్రీను నాగరాజు బాలచంద్రయ్య వీరి తోపాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# ఎస్ఆర్ నగర్ కాలనీలో లడ్డూ రు 1,61,000 వేలంపాట

లో దక్కించుకున్న మంచన్‌పల్లి ప్రియాంక రమేష్ గౌడ్ దంపతులు

షాద్‌నగర్, సెప్టెంబర్ 5(మన సాక్షి గొంతుక)షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఎస్ఆర్ నగర్ కాలనీలో పార్క్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డు వేలంపాట జరిగింది. ఈ సందర్భంగా లడ్డు 1,61,000 ధర పలికి, మల్లికార్జున కాలనీకి చెందిన మంచన్‌పల్లి ప్రియాంక%-%రమేష్ గౌడ్ దంపతులు విజయవంతంగా కైవసం చేసుకున్నారు. అనంతరం వారు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, నవరాత్రులలో గణనాథునికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టామని, కాలనీ వాసులందరూ కలిసి జరుపుకున్న ఈ ఉత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా ముగిశాయని తెలిపారు. "విఘ్నేశ్వరుని దయవల్ల అందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాం" అని వారు అభిలషించారు.ఈ నిమజ్జనం వేడుకల్లో మహేష్, సతీష్, సంజీవ రెడ్డి, అశోక్, ప్రతాప్ రెడ్డి, నందు, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నవీన్ రెడ్డి, మల్లికార్జునప్ప, శ్రీనివాస్ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# శబరిష సేవాసమితి లడ్డు రూ.1,35,000 లకు శ్రీకాంత్ కైవసం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు సాయినగర్ కాలనీలో శబరిశ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద గణేశునికి గురువారం రాత్రి నిమజ్జనం జరిగింది. అనంతరం లడ్డూను వేలం పాటలో రూ. 1,35,000 లకు సాఫ్ట్ వేర్ ఉద్యోగి శ్రీకాంత్ మహేశ్వరి దంపతులు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, దారం వెంకటేష్ ఉన్నారు.




# ప్రమాదవశాత్తు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు చిన్నారుల ఆర్థిక సహాయం అందజేసి వైద్యులు

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 విజయభాస్కర్
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన రాముడు,సంధ్ దంపతులు మొన్న తాటికుంట రిజర్వాయర్లో చేపలు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి సమక్షంలో డాక్టర్ హర్ష వర్ధన్ గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు,చిన్నారుల లక్ష్మీ ,చైతన్య 20 వేలు రూపాయలు చెక్కులను ఆర్థిక సహాయం అందజేశారు.
భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో %ూాజూ% ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి చక్రధర్ రెడ్డి, గోవిందు, నాగేంద్ర యాదవ్, జనార్ధన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గణనాధుని దర్శించుకున్న ఎస్.ఐ లు కళ్యాణ్ కుమార్, సిహెచ్. శ్రీకాంత్

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 విజయభాస్కర్
గద్వాల పట్టణ కేంద్రంలోని 30వ వార్డు నందు (%వాఖవీవీ%) సుంకులమ్మ మెట్టు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలోని వినాయకుడికి ప్రత్యేక పూజాలు చేసి దర్శించుకున్నారు. అనంతరం పట్టణ ఎస్.ఐ కళ్యాణ్ కుమార్ గారిని మరియు గద్వాల రూరల్ ఎస్.ఐ సిహెచ్ శ్రీకాంత్ గారిని శాలువా, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల నరేష్, రంగన్న, పవన్ సత్యం వీరేందర్ మనోహర్ శ్రీకాంత్ సందీప్ శివ మరియు 30వ ,వార్డు యువకులు తదితరులు ఉన్నారు.



## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

# వినాయకుల దర్శనం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 05 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలోని పలు వినాయక మండపాలను సందర్శించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గణనాధులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అతని తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజా మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి ఎ ఎం సి చైర్మన్ బీమా సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజి రెడ్డి,డైరెక్టర్లు కట్ట లక్ష్మణ్రావు,చాడ సత్తన్న, జెరిపోతుల కొమురయ్య, తాజా మాజీ సర్పంచ్లులు చిర్ర గంగాధర్,పురాంశెట్టి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ పురాంశెట్టి గౌతమ్, టౌన్ ప్రెసిడెంట్ నేరెళ్ల మహేష్, సీనియర్ నాయకులు రాపల్లి గంగన్న.తడగొండ విజయ్, చెవుల మద్ది గంగాధర్, నలవాల రమేష్,జెరిపోతుల అనిల్,తాండ్ర పవన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాట్ల ఎల్లయ్య.గ్రామస్తులు మహిళలు జెరిపోతుల విజయ, తుడుం లలిత,తుడుం మల్లవ్వ, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

# అందుకున్న వెంకటాపురం సతీష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా విద్యారంగంలో మరో గర్వకారణమైన ఘట్టం చోటుచేసుకుంది. పి.ఏ.పల్లి మండలం, బాలాజీనగర్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పాల్వాయి గ్రామానికి చెందిన శ్రీ వెంకటాపురం సతీష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా సతీష్ ఘనంగా అవార్డును స్వీకరించారు.ఉపాధ్యాయ వృత్తిని సేవగా భావించి, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో నిత్యం కృషి చేస్తున్న సతీష్ ప్రతిభకు ఈ అవార్డు గౌరవ సూచికమని అధికారులు, సహచరులు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత ఇస్తూ, సామాజిక కార్యక్రమాల్లోనూ చురుకుగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సతీష్ మాట్లాడుతూ, "ఈ అవార్డు నా ఒక్కరి కృషి కాదు. పాఠశాల సిబ్బంది సహకారం, విద్యార్థుల కృషి, గ్రామ ప్రజల ప్రోత్సాహం వల్లే సాధ్యమైంది. భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి ఇది నాకు ప్రేరణగా నిలుస్తుంది" అని అన్నారు.సతీష్ విజయంపై పాల్వాయి గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, "మన ఊరి గర్వకారణం" అని కొనియాడారు. విద్యారంగంలో ఆయన కృషి ఇతర ఉపాధ్యాయులకు కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## ఉద్యమకారుడు

# వర్ర వెంక రెడ్డి అన్నదానం



మన సాక్షి ప్రతినిధి ఏడుకొండలు నల్లగొండ జిల్లా అనుముల మండలంలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు లో శ్రీ సిద్ధి వినాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో జరిగినటువంటి గణేష్ నవరాత్రి ఉత్సవాలలో మలిదశమ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి అన్నదానంలో పాల్గొని తానే స్వయంగా వచ్చిన భక్తులందరికీ వడ్డీయడం జరిగింది . అదేవిధంగా వర్ర వెంక రెడ్డి మాట్లాడుతూ అన్నదానం కార్యక్రమం జరిపించడం ఎంతో సంతోషకరం అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా పోలీసు వారు చెప్పినటువంటి విధివిధానాలను సూచనలు పాటించి నిమజ్జనాన్ని చాలా భయభక్తులతో జరిపించుకోవాలని ఎలాంటి అవాంతనీయ సంఘటనలు చోటుచేసుకుంటూ చూసుకోవాలని కమిటీ సభ్యులు ఇది గ్రహించాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఉద్యమకారులు యువకులు అనేక మంది భక్తులు పాల్గొనడం జరిగింది





## రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలి:టి.డి.పి డిమాండ్

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర నియ్జైజకవర్గ కేంద్రమైన మధిర మండలం లో ఇటీవల అధిక వర్షాలు,వరదల కారణంగా రైతులకు జరిగిన పంట నష్టాన్ని పరిశీలించేందుకు వంగవీడు,కృష్ణాపురం గ్రామాల పరిదిలో టి.డి.పి నాయకుల బృందం పర్యటించింది.ఈ సందర్భంగా వంగవీడు రెవెన్యూలో కౌలు రైతు బాణావత్ బంగీ(పట్టాదారు చావా విజయ)తనకు చెందిన 10 ఎకరాల పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని నాయకులకు వివరించాడు.టి.డి.పి ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ డా,వాసిరెడ్డి రామనాథం,రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్ట పరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలని,పంట నష్టాన్ని పారదర్శకంగా అంచనా వేసేలా సంబందిత అధికారులు,ఉద్యోగులను ఆదేశించాలని అలాగే యూరియా కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు.మండల అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు,పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు,రైతు నాయకులు వాసిరెడ్డి ప్రకాశరావు,ఉపేంద్ర మాట్లాడుతూ 1ఎకరం వున్న రైతుకు,5ఎకరాలు వున్న రైతుకు 1 యూరియా బస్తా ఇస్తున్నారని దీని వల్ల ఉపయ్గెగం ఏమిటని ప్రశ్నించారు.రెండవ పంటకైనా యూరియా కొరత లేకుండా చూడాలన్నారు.టి.డి.పి నాయకుల బృందంలో తెలుగుయువత నాయకుడు యలమంచలి శివ,పట్టణ ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరావు,ఐ.టి.డి.పి నాయకుడు అనుమ్జైలు.సతీష్ వున్నారు.కృష్ణాపురం గ్రామానికి చెందిన మండల నాయకుడు దేవభక్తుని వెంకట్,కర్నాటి జయప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతు నాయకులు కర్నాటి వీరభద్రరావు,నల్లమల రాము,తాతిన రాంబాబు,కర్నాటి శ్రీనివాసరావు,చెరుకూరి వెంకట్రావు,సూరోజు రాజు తదితరులు పాల్గొన్నారు.



# స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 5(మన సాక్షి గొంతుక)ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2024లో డీఎస్సీ రాసి మెరిట్ స్కోర్ సాధించిన స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు.తెలంగాణ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలోని డా. సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి సంఘం నాయకులతో కలిసి నివాళు లర్పించిన అనంతరం గిద్దె రాజేష్ మాట్లాడుతూ"విద్య సమాజానికి పునాది, ఉపాధ్యాయులు దాని రూపశిల్పులు" అన్నారు.2024 డీఎస్సీ పరీక్షలో స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు 100% రిక్రూట్మెంట్ చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం కేవలం 30% మాత్రమే నియమించి, 70% ప్రమోషన్లకు కేటాయించిందని, దీంతో మెరిట్ స్కోర్ సాధించిన అనేకమంది నిరాశలో మగ్గుతున్నారని తెలిపారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి తప్పును సరిదిద్దుకోవాలి. ఇప్పటికే అర్హత సాధించిన ప్రతి స్పెషల్ బీఈడీ అభ్యర్థికి ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలి" అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బీఈడీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు, ఉస్మానియా యూనివర్సిటీ దివ్యాంగ సంఘం నాయకుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

# గురువులకు ఘన సన్మానం



షాద్‌నగర్, సెప్టెంబర్ 5 (మన సాక్షి గొంతుక )ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శాద్‌నగర్ సాయిరాజా ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ స్టార్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించారు.కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎం. రామచంద్రయ్య, పీఎం జెఎఫ్ మంచిరేవుల సాయి కృష్ణ, మాజీ రీజినల్ చైర్మన్ జి. నారాయణ, సహాయ కార్యదర్శి మల్చం మురళి, లయన్ మెంబర్స్ సుగురు నరసింహారావు, కే. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.సన్మానం పొందిన ఉపాధ్యాయులు:ఆనంద్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి సత్యం, బి. శంకర్, నాగిళ్ల వెంకట్, రమేష్, తిరుపతయ్య, యాదయ్య, గణేష్, నర్సింలు, నటరాజ్, రాజ్యలక్ష్మి, గుబ్బ స్వామి, గుబ్బ పద్మ, సి. నర్సింలు.ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం : అధ్యక్షులు రామచంద్రయ్య,క్లబ్ అధ్యక్షులు ఎం. రామచంద్రయ్య మాట్లాడుతూ "గురువులే సమాజానికి దారిదీపం. విద్యార్థులను సన్మార్గంలో నడిపించి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే. అలాంటి గురువులను సన్మానించడం మా లయన్స్ క్లబ్‌కు గౌరవంగా భావిస్తున్నాం" అని పేర్కొన్నారు.విద్యార్థుల విజయమే మా గౌరవం : నాగిళ్ల వెంకట్,సన్మానం పొందిన ఉపాధ్యాయుల్లో ఒకరైన నాగిళ్ల వెంకట్ మాట్లాడుతూ "సమాజ అభివృద్ధి కోసం కృషి చేసే ప్రతి ఉపాధ్యాయుడి వెనుక విద్యార్థుల విజయమే ప్రేరణగా ఉంటుంది. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడం మా కష్టం ఫలించినట్టే" అని తెలిపారు.



## మహమ్మదాబాద్‌లో ప్రధానమంత్రి

# చిత్రపటానికి పాలాభిషేకం:

## కొత్త జిఎస్టి సంస్కరణలకు ఘన స్వాగతం

మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ మహమ్మదాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు మూస నరసింహ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కొత్త జీఎస్టీ సంస్కరణలకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మూస నరసింహ మాట్లాడుతూ, ఎర్రకోటపై ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రధానమంత్రి మోదీ జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు చేశారని తెలిపారు. పాలు, మందులు, విద్యా వస్తువులపై 0% జీఎస్టీ, ట్రాక్టర్లు, ఇరిగేషన్ పరికరాలపై 5% జీఎస్టీ, బైక్‌లు, కార్లు, ఆటోలపై 28% నుంచి 18%కి తగ్గింపు,ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు సులభ రిజిస్ట్రేషన్, వేగవంతమైన రిఫండ్‌లు వంటి చర్యలు రైతుల నుంచి వినియోగదారుల వరకు అందరికీ లాభించనున్నాయని అన్నారు.జిల్లా కౌన్సిల్ సభ్యుడు కురువ కృష్ణ మాట్లాడుతూ, ఈ సంస్కరణలు వికసిత భారత్ లక్ష్యం వైపు బలమైన అడుగు అని వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కిషన్ మోర్చా నాయకులు నరసింహులు, చౌదరి శ్రీనివాసులు, మాజీ బీజేవైఎం అధ్యక్షుడు గూళ్ల శ్రీనివాస్, కార్యదర్శి ఈశ్వర్, బూత్ అధ్యక్షులు శ్రీనివాసులు, చెన్నయ్య, ఆంజనేయులు, గిరిజన మోర్చా నాయకులు సురేష్ కుమార్, బెణిక్య నాయక్, కార్యకర్తలు శివకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# "గుమ్మడికాయల దొంగ పేరు వినగానే ఎవరు ఉలిక్కిపడతారు..?"



షాద్‌నగర్, సెప్టెంబర్ 5 (మన సాక్షి గొంతుక:మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వ్యాఖ్యలపై షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. "మా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాలేశ్వరం అవినీతి, గత పదేళ్ల బీఆర్ఎస్ అక్రమాలపై మాట్లాడితే.. అంజయ్య యాదవ్ ఎందుకు ఉలిక్కిపడుతున్నారు..? గుమ్మడికాయల దొంగ పేరు వినగానే భుజాలు తడుముకోవడం ఎందుకు..?" అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు.శుక్రవారం పట్టణంలో జరిగిన మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, పార్లమెంటరీ నాయకులు పురుషోత్తం రెడ్డి, అగ్గనూర్ బస్వం, చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, క్యూ సెట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ

# చిత్రపటానికి పాలాభిషేకం

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్
బోనకల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక ఆధ్వర్యంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సామాన్య మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ స్లాబ్స్ ను తగ్గించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ నరేంద్ర మోడీ ఫోటోకు పాలాభిషేకం చేయడం జరిగింది. దీనివలన దేశవ్యాప్తంగా అనేకమంది పేద మధ్య తరగతి వర్గాలకు లబ్ధి చేకూరాలని ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తాళ్లూరు సురేష్,జంపాల రవి,మందపల్లి పాపారావు,ఏనుగు సుమన్ బాబు,మరీదు పరశురాం,దొంతిబోయిన సురేష్, దొంతిపోయిన వెంకటరావు, బెజవాడ నాగరాజు,మామిళ్ళ కోటేశ్వరరావు,బోయినపల్లి గోపాల్, బంధం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధి దిశగా అడుగులు

శాద్‌నగర్, సెప్టెంబర్ 5 (మన సాక్షి గొంతుక):గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ అన్నారు. శాద్‌నగర్ మండలం నిర్దవెల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న కొత్త విద్యుత్ లైన్, పాత విద్యుత్ వైర్ల స్థానంలో నూతన విద్యుత్ వైర్ల మార్పిడి పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, “మండల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించేందుకు మా ప్రయత్నం కొనసాగుతుంది. గ్రామంలో విద్యుత్ సమస్యలు దీర్ఘకాలంగా ఉండగా, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో రూ.10 లక్షల నిధులు మంజూరు చేయించాం. త్వరలోనే ఈ పనులు పూర్తి కావడంతో గ్రామ ప్రజలకు అంతరాయం లేని విద్యుత్ అందుతుంది” అని పేర్కొన్నారు.అలాగే ఆయన మాట్లాడుతూ, “ఎమ్మెల్యే శంకర్ నిరంతరం ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. గ్రామాభివృద్ధి దిశగా ఇది మరో ముఖ్యమైన అడుగు” అని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు దిద్దెల ముత్యాలు, మాజీ డిప్యూటీ సర్పంచ్ ఖాజా పాషా, దిద్దెల జంగయ్య, బడక మల్లయ్య, జానకి రాములు, అజిత్ ఖాన్, ఖాజా బాషా, మునీర్, ఫెరోజ్, పాల యాదయ్య, రఫిక్, జిలాని, కాంట్రాక్టర్ ధనుష్, లైన్మెన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధి పనులతో నిర్దవెల్లి గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యలు పరిష్కారం కానున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.




## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేధం

సెప్టెంబర్ 5 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రం లో రాయగిరి-మోత్కూర్ ప్రధాన రహదారిపై సీఐ జే హనుమంతు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేధం,అలా ఎవరైనా మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు, యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు,మద్యానికి బానిసలై జీవితాలు కోల్పోతున్నారు అని అన్నారు,అలాగే గణేష్ శోభాయాత్రలు శాంతియుతంగా జరుపుకోవాలని యువతకు పలు సూచనలు ఇచ్చారు,ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు,హెడ్ కానిస్టేబుల్ మల్లేష్,లక్ష్మణ్,కిషోర్ కుమార్,నరేష్ కుమార్,విజయ్ తదితరులు పాల్గొన్నారు,




## కళాశాల గుర్తింపును రద్దు చేయాలని బిఆర్ఎస్వి డిమాండ్

మన సాక్షి గొంతు ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మండల పరిధిలోని దొంతాన్ పల్లి గ్రామ శివారులో గల్ కళాశాల ఆవరణలో ఈనెల 4వ తేదీ గురువారం గంజాయి కలకలం రేపింది. కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు, మహారాజ్ పెట్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ అయినందుకు నిరసనగా శుక్రవారం బిఆర్ఎస్ వి ఉస్మానియా యూనివర్సిటీ ఇన్చార్జ్ నాగేందర్ కార్యకర్తలతో కలిసి కళాశాల ఆవరణలో ధర్నా చేపట్టారు. కళాశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు ధర్నా చేస్తున్న వారిని మోకిల పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

సెప్టెంబర్ 5 మన సాక్షి గొంతుకఆత్మకూర్(యం)మండలం పారుపల్లి గ్రామ నివాసి అయిన బిఆర్ఎస్ కార్యకర్త దొంతరబోయిన వెంకటేష్ ఆనారోగ్య కారణాలతో మృతి చెందారు,వారి మరణానికి సంతాపం తెలియజేస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5000/-రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పారుపల్లి తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్,మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని రంగయ్య,నాయకులు సోమరాజయ్య,కిషన్ రెడ్డి, లక్ష్మీనారాయణ,కృష్ణమూర్తి, నరసయ్య,వెంకటయ్య, అంజయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం రైతుల అవస్థలు



సెప్టెంబర్ 5 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రం లో ఆత్మకూరు మండల పరిసరాల గ్రామాల నుంచి యూరియా కోసం వచ్చిన రైతులను ఉద్దేశించి ఆత్మకూరు బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ యూరియా దొరకక నానా ఇబ్బందులకు గురవుతున్న రైతులను పట్టించుకోని ప్రభుత్వ అధికారులు,యూరియా కోసం రైతులు చెప్పులు పెట్టి పడిగాపులు కాస్తుంటే చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు,యూరియా సరిపోయేంత పంపించాము ఎలాంటి ఇబ్బందులు లేవని స్టేట్మెంట్లకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం,సరిపోను యూరియా ఉంటే పడి కాపులు కాయాల్సిన కర్మ మాకు ఏంటి అని రైతులు గగ్గోలు పెడుతున్నారు,యూరియా బస్తాలు పక్కదారులు పడుతున్నాయని అనుమానం లేకపోలేదు,ఇప్పటికైనా అధికారులు స్పందించి,నిద్ర మత్తు వదిలి,కళ్ళు తెరిచి సరైన నిర్ణయం తీసుకొని రైతులకు న్యాయం చేయాలి,లేనియెడల రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించి,రైతులకు యూరియా దొరికేదాకా ఉద్యమిస్తామని అన్నారు,



## యువ గణేష్ మండపంలో సీఐ శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్‌గండేటి):శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు సాయి నగర్ కాలనీలో యువ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో గణేశుడికి సీఐ శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు సిఐను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం

సెప్టెంబర్ 5 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లో ఉపాద్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగాయాస పద్మారెడ్డి రిటైర్డ్ హెచ్ యం,రచ్చ శంకర్ రిటైర్డ్ హెచ్ యం లను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తరపున సన్మానించడం జరిగింది,ఈ సంధర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ ఉపాద్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఉపాధ్యాయులను అందరు గౌరవించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో జక్కుల ప్రభాకర్,సుల్తాన్ పురుషోత్తం, పర్కాల నర్సయ్య,శంకరయ్య, మాద నర్సయ్య, జన్నాయికోడె రామలింగయ్య, మజ్జిగ తదితరులు పాల్గొన్నారు,




## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

సెప్టెంబర్ 5 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో హనుమాన్ యూత్ ఆద్వర్యం లో లైఫ్ వాలంటరీ బ్లడ్ సెంటర్,ఏ యూనిట్ ఆఫ్ లైఫ్ వాలంటరీ ఆర్గనైజేషన్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ క్యాంప్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది,దీనికి ముఖ్య అతిథులుగా తాజా మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా, తాజా మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి,లింగరాజుపల్లి తెరాస నాయకులు ఎర్ర అమృత రెడ్డి,తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర సోమీ రెడ్డి, సంతోష్ రెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు, ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,



## గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

తిరుమలాయపాలెం ఆగస్టు 5 (మన సాక్షి గొంతుక) గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తిరుక్కో సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ గ్రామాన గణేష్ ఉత్సవాలు ఘనంగా జరగగా శుక్రవారం సంప్రదాయ బద్ధంగా శోభాయాత్రతో గంగమ్మ ఒడికి గణనాథులు చేరాయి మండల పరిధిలోని ఏలు వారి గూడెం గ్రామంలో కీర్తిశేషులు యల్మారెడ్డి సత్యనారాయణరెడ్డి కుమారులు యల్మారెడ్డి జైపాల్ రెడ్డి యల్మారెడ్డి అశోక్ రెడ్డి ఎన్నారై కాంగ్రెస్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ దేవవరం దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకులు వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన గణనాధులను ప్రత్యేక వాహనాల ద్వారా చక్కటి అలంకరణ చేసి సంప్రదాయ వస్త్రాలను ధరించి భజన కోలాట పాటల సాంస్కృతిక కార్యక్రమాలు మహిళలు చిన్నారులు కోలాట నృత్యాల మధ్య శోభయాత్ర నిర్వహించి సమీప చెరువులలో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో మద్దికుంట్ల యమునా రెడ్డి కంచాల పెద్ద బద్రారెడ్డి చింత రెడ్డి రఘురాం రెడ్డి దొంగల ఉపేందర్ రెడ్డి గుగులోత్ నరసింహ బావ్ సింగ్ కుమార్ నరేష్ శ్రీకాంత్ ఉపేందర్ రేఖ వినోద్ కుమార్ దిండు గోపి ఈలపొంగు అశోక్ రాజు కోసూరి శ్రీనివాస్ ఆయా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో ప్రజలను అప్రమత్తం చేశారు

## టిజిఎన్పిడిసిల్ ఏఈ అసోసియేషన్ కంపెనీ సెక్రటరీగా దిలీప్ కుమార్...



మన సాక్షి గొంతుక/తొర్రూర్ ఆగస్టు 5. తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన మడిపెద్ది దిలీప్ కుమార్ పీజీ ఎన్పీడీసీఎల్ ఏఈ అసోసియేషన్ కంపెనీ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈనెల రెండవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నాలుగు కంపెనీల ఎన్నికలు జరగగా శుక్రవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో టీజీడీసీఎల్ కంపెనీ సెక్రటరీగా మడిపెద్ది దిలీప్ కుమార్ విజయం సాధించారు, ఇతను ప్రస్తుతం గొర్రెకుంట ఏఈగా విధులు నిర్వర్తిస్తు వైస్ ప్రెసిడెంట్ గా నవీన్ జగిత్యాల ఏఈగా,జాయింట్ సెక్రటరీగా సిహెచ్.నవీన్ నయీమ్ నగర్ ఏఈగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారు.సమస్యలపై పరిష్కారం పై దృష్టి సాధిస్తామని అన్నారు.తమపై నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అధికారులు,పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం .జనగాం జిల్లా బచ్చన్నపేట, పేద మధ్యతరగతి ప్రజలు వాడే వస్తువులపై జీఎస్టీ భారాన్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండల శాఖ బిజెపి అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులు వాడే పెన్సిల్లు, పెన్నులు, పుస్తకాలు అదేవిధంగా, పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లకు వాడుతున్న సిమెంటు, స్టీలు అదేవిధంగా మధ్యతరగతి ప్రజలు వాడే నిత్యవసరాల పైన జీఎస్టీ భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పార్లమెంటు లో ఏకగ్రీవంగా తీర్మానిస్తూ చేసేందుకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రజలు రుణపడి ఉంటారని, నరేంద్ర మోడీ కి పేద మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసు అని వారు అనుభవించి వచ్చారు కావున కష్టాలు తీర్చేందుకు ఎల్లప్పుడూ మోదీ ముందు ఉంటారని అన్నారు నరేంద్ర మోడీకి పాలాభిషేకం మాత్రమే కాదు అని పేద ప్రజల గుండెల్లో వారి గుడి కట్టారు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మిన్నెలాపురం జలంధర్, సీనియర్ నాయకులు కూరల వెంకటరెడ్డి, దొంతల చంద్రమౌళి, చిమ్ముల నరేందర్ రెడ్డి, పెండెం నాగేష్, ఉపాధ్యక్షుడు రాపల్లి చక్రపాణి, బీజేవైఎం ఉపాధ్యక్షుడు కక్కర్ల గణేష్,కేశయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 5 ( మన సాక్షి గొంతుక)వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించి కుంకుమ పూజలు దీపాల అలంకరణ అన్నదానాలు నిర్వహించి నవరాత్రి నవరాత్రులు మండపాల వద్ద మహిళలు చిన్నారులు ఆటపాటలతో కన్నుల పండగ సాగిన గణేష్ ఉత్సవాలు నవరాత్రులు ముగియటంతో శుక్రవారం గణనాథులను గంగమ్మ ఒడికి చేర్చారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో అంబేద్కర్ నగర్ యూత్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ శోభాయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను పిండిప్రోలు గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. శోభాయాత్రలో గ్రామంలో డీజే సప్పులతో యువకుల ఆటపాటలతో గ్రామంలో సందడి నెలకొంది ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోపోజి రమేష్ బాబు అంబేద్కర్ యూత్ నిర్వాహకులు దారా నవీన్ విడతల ప్రవీణ్ పప్పుల వరుణ్ తేజ్ విడతల వీరబాబు దా మల్ల జస్వంత్ విడతల వంశి విడతల పండు నాగేల్లి రుషి మెట్టు సారధిక్ గోపోజి గోపీచంద్ గ్రామ పెద్దలు గోపోజి పిచ్చయ్య పప్పుల ప్రసాద్ దోమల క్రాంతి కుమార్ పప్పుల ప్రసాద్ మెట్టు మధు పప్పుల చిన ఉపేందర్ పప్పుల చందన్ పదముత్తు దేవా తదితరులు పాల్గొన్నారు



## అన్నదానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగరం గ్రామంలో హనుమాన్ గుడి వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని లక్ష్మీ పూజలు నిర్వహించి అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, వినాయకుని విగ్రహం దాత, నూకల రవీందర్ రెడ్డి, అన్నదాతలు కొల్ల నర్సిరెడ్డి, కొప్పురపు రాజేంద్రప్రసాద్ రెడ్డి, కొప్పురపు విప్లవ్ రెడ్డి, జంగిలిబిక్షపతి,ఇజ్జగిరి రాములు ఆరేళ్ల భాస్కర్ , ఈ కార్యక్రమంలో చల్ల రమేష్ రెడ్డి, ఎల్లా చంద్రారెడ్డి, నిడిగొండ సత్తయ్య, రాపెల్లి జనార్ధన్, ఇజ్జగిరి పరశు రాములు,ఇజ్జగిరి కరుణాకర్, ఇజ్జగిరి నరేష్, యం బిక్షపతిజల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు



## 6న సరితమ్మ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం.



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ ఐదు విజయభాస్కర్బడుగుల సింహ స్వప్నం నముకున్న ప్రజల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకురాలు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయం నందు శనివారం సెప్టెంబరు 06న సరిత తిరుపతయ్య దళం (%వా=వూ%) అధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.. కావున కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా స్థాయిల జిల్లా, తాలూకా,పట్టణ,మండల,గ్రామాల సీనియర్, యువజన,విద్యార్థి విభాగాల నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి చేయించి ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరుతున్నాము.

## నేడు శంకర్‌పల్లికి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న రాక

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డు లో రుద్ర వినాయక యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపానికి నేడు శనివారం సాయంత్రం 6 గంటలకు ఎమ్మెల్సీ, కవి, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న రానున్నారని ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించగలరని కమిటీ సభ్యుడు విక్రాంత్ సింగ్ కోరారు.



## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రెడ్ క్రాస్ సొసైటీ వారి పురస్కారం పొందిన హై స్కూల్ హెచ్ఎం ఎం బి ఎన్ జ్యోతి



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 5 (మన సాక్షి గొంతుక ) గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా11 మంది ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఛైర్మెన్ డా. వెలిగేటి చంద్రమోహన్ అధ్యక్షత వహించి, వారు మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదన్నారు. ఈరోజున మేము ఈ స్థాయిలో ఉన్నామంటే అది గురువుల వలెనే అని అన్నారు. ప్రేవైట్ విద్యాసంస్థలు కన్నా ప్రభుత్వ విద్యాసంస్థలలో మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విశ్రాంతి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు పరిసే పుల్లయ్య మాట్లాడుతూ మంచి ఉపాధ్యాయులు ఉంటేనే దేశం బాగుపడుతుందని ఎందరినో అభివృద్ధి పదంలో నడిపించే వాడే ఉపాధ్యాయుడు. అలాగే మంచి పౌరుడుగా, ఉన్నత స్థాయిగా తీర్చిదిద్దేది ఒక్క ఉపాద్యాయుడు మాత్రమే అని అన్నారు. వక్తలు మాట్లాడుతూ భావి తరాలను తీర్చి దిద్దే ఉపాద్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈనాటి కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు శ్రీయుతులు కేసాగాని వెంకటేశ్వర్లు, పిల్లి శ్రీనివాసరావు, చిలకబత్తిని కనకయ్య, కామర్తపు గోపాలరావు, ఎం.డి. బాబు గడదేసి వెంకటేశ్వర్లు, కొత్త సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి సుధాకర్, తాతా రాఘవయ్య, మంత్రిప్రగడ బాల నాగజ్యోతి, కోట రామబ్రహ్మం గార్లను ఘనంగా సన్మానించారు. అలాగే రెడ్ క్రాస్ సభ్యులు భాస్కర్ గుప్తా జన్మదినాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. శ్రీమతి విజయలక్ష్మి, స్టేట్ కమిటీ మెంబర్ సాధినేని జనార్ధన్ రావు, సభ్యులు వేగినాటి లక్ష్మయ్య, ఏ. గోవర్ధన్ రావు, శ్రీహరి, జల్లా వెంకటేశ్వర్లు, అనాసి రాధాకృష్ణ, రాఘవయ్య, జి. వెంకటేశ్వర్లు, దుగ్గినేని శ్రీనివాసరావు, యస్. కృష్ణమూర్తి, పి. సుధాకర్, పరిస పుల్లయ్య జాన్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్/గండీడ్ : (సెప్టెంబర్ 5, 2025 ప్రతినిధి): గురుపూజ దినోత్సవం సందర్భంగా సాలార్ నగర్ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ గండీడ్ ఈశ్వరయ్య గౌడ్ గారు తన నివాసంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తన మొదటి గురువైన విశ్రాంత ఉపాధ్యాయులు బంటు నరసప్ప దంపతులను సన్మానించారు. అలాగే, అదే గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్, బైకడి సాయన్న (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెన్నచెడ్) గార్లను కూడా సత్కరించారు.గురువుల గ్రామంగా ప్రసిద్ధి చెందిన వెన్నచెడ్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులైన జి. రాములు, సుభాస్, సౌదరి నారాయణ రెడ్డి, నరేందర్ రెడ్డి, సి. నరేందర్, సత్యసాయి సేవా సమితి సభ్యులైన శివ మల్లప్ప, గుంతల బుగ్గయ్య గౌడ్ గార్లను కూడా ఈ సందర్భంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బంటు సాయిలు, జిన్నారం గోపాల్, భద్రు, రిపోర్టర్ ఆంజనేయులు, డీలర్ల సంఘం అధ్యక్షులు గోపాల్ గౌడ్, యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గురువుల పట్ల కృతజ్ఞతను తెలియజేస్తూ, వారి సేవలను కొనియాడారు.





## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో శుక్రవారం మిలాద్-ఉన్ నబి , హజ్రత్ మహమ్మద్ ముస్తఫా ప్రవక్త జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి షమీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షమీం మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ముస్లిం సోదరులు కలసి ఈద్గా వద్దకు చేరుకొని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రవక్త జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ మెంబర్స్ షబ్బీర్ ముస్తఫా, అజీజ్, యాసిన్, వసీం, మోసి న్ ,అయాజ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండలం పరిధిలోని పిల్లిగుండ్ల, ప్రొద్దుటూరు గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో వినాయకులకు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే శుక్రవారం ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాములు గౌడ్, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్, జిల్లా దిశ కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, వైభవ్ రెడ్డి, చంద్రశేఖర్, ప్రతాప్ రెడ్డి, రాజు, రఘుపతి రెడ్డి, మోహన్ రెడ్డి, సంజీవరెడ్డి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చిన బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పెరుమాళ్ళ లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బిఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, వారి కుటుంబ సభ్యులకు,10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కొంగళ్ల జోగిరెడ్డి,కంబాలపల్లి మల్లారెడ్డి, బండి అలెగ్జాండర్, బర్ల మల్లేష్, జెనిగే వెంకటేష్, కరోబార్ నూకం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు.శుక్రవారం యాచారం మండలం మాల్ గ్రామ పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ ఐక్యత,భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,సుఖశాంతులను అందించాలని విఘ్నేశుడిని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీ రాజు, ఎస్సై ఉయ్యాల మధు,ఇందిరమ్మ కాలనీవాసులు,భగత్ సింగ్ యూత్ సభ్యులు,మాల్ గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన పెరుమళ్ళ లక్ష్మయ్య
# కుటుంబాన్ని ఆదుకుంటా

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండలం పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పెరుమాళ్ల లక్ష్మయ్య అనారోగ్యం తో మరణించారు. ఈవిషయాన్ని తెలుసుకున్న డాక్టర్ రాజు నాయక్ ఫోన్ చేసి కుటుంబ సభ్యులతో మాట్లాడి అన్ని విధాలుగా తోడుగా ఉంటానని తెలిపారు. అంత్య క్రియలకు తక్షణ సహాయం 10వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమం లో గుండె సుభాష్,భూపతి శివ ప్రసాద్,మరాఠి వివేక్,మరాఠీ అరుణ్,పెరుమాళ్ల వంశీ ,పెరుమాళ్ల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.




# జడ్చర్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ సన్మానం

జడ్చర్ల, సెప్టెంబర్ 5(మన సాక్షి గొంతుక)జడ్చర్ల పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ నివాసంలో శుక్రవారం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. నూతన సభ్యులకు పూలు, శాలువాలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్ర శేఖర్ మాట్లాడుతూ విలేకరుల పాత్ర సమాజంలో అత్యంత కీలకమని, ప్రజలకు%–%నాయకులకు మధ్య వారధిగా నిలుస్తారని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు నిరంతరం కృషి చేస్తున్న సేవకులని అభినందించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉపాధ్యక్షుడు శేఖర్, జాయింట్ సెక్రటరీ మల్లేష్, కోశాధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మయ్య మరణం చాలా బాధాకరం

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన పెరుమాళ్ళ లక్ష్మయ్య మరణించిన విషయం తెలుసుకొని, ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన నజ్జిక్ సింగారం గ్రామమానికి చెందిన దార నిర్మల మరణించిన విషయం తెలుసుకొని ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు

## ఓడ చెట్టు మహా గణనాథుని లడ్డుని 1,11,000
# రు -లకు చెన్న బ్రదర్స్



(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... బొడ్రాయి పూడ చెట్టు మహా గణనాథుని వద్ద.. చెన్న బ్రదర్స్.. చెన్న సంతోష్, చెన్న రామ్ చరణ్. కలిసి గ్రామ పెద్దల సమక్షంలో 1,11,000/- రూపాయలకు లడ్డుని కైవసం చేసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పిఎస్సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ వార్డు మెంబర్లు మాజీ ఎంపీటీసీలు యువజన సంఘం నాయకులు గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు యువకులు , చిన్నారులు యొక్క కార్యక్రమంలో పాల్గొని.. విజయవంతం చేయడం జరిగింది

# బుర్రి శంకర్ యాదవ్ కు శ్రద్ధాంజలి

ఘటించిన. నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంనిడమనూరు మండలం, వేంపాడు గ్రామంలోగ్రామ యువ నాయకులు, బుర్రి పరమేష్ యాదవ్ సోదరుడు,బుర్రి శంకర్ యాదవ్ రాత్రి అకస్మాత్తుగా మరణించడం జరిగింది. నివాసం లో వారి పార్టీవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి,శ్రద్ధాంజలి ఘటించినఅంకతి సత్యంబుర్రి శంకర్ యాదవ్ మరణం చాలా బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు చైర్మన్ తో పాటు నిడమానూరు కోర్టు ఏ జి పి ఉన్నాం చిన్న వీరయ్య ముప్పారం మాజీ సర్పంచ్ ముఖ్య సలహాదారుడు,మేరెడ్డి వెంకటరమణ,బత్తుల సుజయ్, పొలాగోని శ్రీనివాస్, వేంపటి రాము రాగం శంకర్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ లింగేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా
# గణపతి నిమజ్జనోత్సవం

చేగుంట మన సాక్షి గొంతు ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 5 మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో 1వా, వార్డ్ లో శ్రీ లింగేశ్వర యూత్ వారు ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనం ఉత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు మంగళవాయిద్యాలతో, తుప్పిటి గుల్ల డ్యా న్సులతో ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేసేందుకు తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకుడు అయిత పరంజ్యోతి ముఖ్యఅతిథిగా వచ్చి ఆ గణనాథుని దర్శించుకున్నారు,, శ్రీ ,లింగేశ్వర యూత్ , కాలనీవాసులు పాల్గొన్నారు

# చెడు వ్యసనాల అంతమే బిఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఊరేగింపు రథాలను అందజేసిన బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో రాయపోల్, నేర్రపల్లి గ్రామాలలోని ప్రధాన ఆలయాలకు ఊరేగింపు రథాలను అందజేసిన బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఉప్పరిగుడ మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాలకు అలవాటు పడకుండా ఆధ్యాత్మిక చెంతకు చేరాలని అన్నారు. ఇబ్రహీంపట్నం పరిధిలో అత్యధికంగా ఇంజినీరింగ్ కళాశాలు ఉండటంతో దేశంలోని వివిధ రాష్ట్రల నుంచి విద్యార్థులు చదువుకోవడానికి ఇక్కడికి రావడం, వారు కళాశాలకు దగ్గరలోని హాస్టల్ లలో ఉండి చదువుకుంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఇదే అదనుగా భావించిన అక్రమ వ్యాపారులు వారికి డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పానీయాలు వంటి చెడు అలవాట్లకు, అలవాటు పడేలా చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల వివిధ గ్రామాల నుంచి కాలేజీకి వచ్చే విద్యార్థులు సైతం చెడు అలవాట్లకు బానిసై ప్రాణాలు పొగ్గొటుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. దానివలన విద్యార్థుల కుటుంబం రోడ్డు మీద పడుతుందన్నారు. యువత చెడు వ్యాసనాలైన గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలు, ఆన్లైన్ గేమ్స్, మత్తు పానీయలను తరిమికొట్టాలని, చెడు వ్యాసనాల అంతమే మన పంతం అని పిలుపునిచ్చారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ పై యువతకు అవగాహన కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షుడు మంకాల దాసు, బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, రాయపోల్ మాజీ ఎంపీటీసీ అచ్చన శ్రీశైలం, గోరిగే రమేష్, మంగ ఐలేష్, మడుపు గోపాల్, నల్ల రమేష్ గౌడ్, దొండ రమణ రెడ్డి, గంగానమోని సతీష్, పోలమోని శంకర్, పాశం నర్సింహా, కాంటెకర్ ఈశ్వర్, గోదాల శ్రీనివాస్ రెడ్డి, దోర్నాల నర్సింహా, కానుగుల సతీష్, డొంకని బాలు, గుడేటి శేఖర్, రవీందర్, నరేష్, ఆల్వాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జంగారెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, ప్రసాద్ గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## లీమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో
# గణేశుని నవరాత్రి వైభవం

శంషాబాద్. మన సాక్షి గొంతుకలీమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్రాజ్ ఆధ్వర్యంలో గణేశుని నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రత్యేక పూజలతో విఘ్నేశ్వరుడు అలంకరించబడి, శోభాయాత్రకు బయలుదేరాడు. ఈ సందర్భంగా నవరాత్రులలో పూజలందుకున్న లడ్డు ప్రసాదాన్ని వేలంపాటలో లీమ్స్ హాస్పిటల్ శివ మేనేజర్ ?30,000లకు, సత్యా మేనేజర్ ?10,000లకు కైవసం చేసుకున్నారు. వారికి ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని విఘ్నేశ్వరుణ్ని ప్రార్థించారు. డాక్టర్ రామ్రాజ్ మాట్లాడుతూ %–% "లీమ్స్ హాస్పిటల్ సిబ్బంది అందరి భక్తి విశ్వాసం అభినందనీయం. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని, హాస్పిటల్ మరింత అభివృద్ధి చెంది ప్రజలకు ఉత్తమ వైద్యసేవలు అందించాలని కోరుకుంటున్నాం" అన్నారు.



# హనుమాన్ ఆలయ లడ్డు వేలం రూ. 1,11,111 లకు రంజిత్ రెడ్డి, సికిందర్ రెడ్డి, శరత్ రెడ్డి లు కైవసం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు చిన్న శంకర్‌పల్లిలో హనుమాన్ ఆలయంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణేష్ నిమజ్జనం ఘనంగా జరిగింది. అనంతరం లడ్డూను వేలం పాటలో రంజిత్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, శరత్ రెడ్డిలు రూ. 1,11,111 లకు దక్కించుకున్నారు. రెండవ లడ్డును శ్రీరాములు రూ. 21,000 లకు కైవసం చేసుకున్నారు. లడ్డూను దక్కించుకున్న వారికి ఉత్సవ కమిటీ సభ్యులు స్వామి వారి శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ లడ్డు వేలం పాటలో వచ్చిన నగదును ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామని పేర్కొన్నారు.



## మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం
# చేసిన బిజెపి నాయకులు...

మన సాక్షి గొంతుక/ తొర్రూర్ ఆగస్టు 5.తొర్రూరు మండలం బిజెపి అద్యక్షుడు గట్టు రాంబాబు ఆద్వర్యంలో పేదలు, మధ్యతరగతి, రైతులకు మేలు చేకూర్చే విధంగా జీఎస్టీ స్లాబ్ లు తగ్గించి ఊరట కలిగించిన ప్రధాని నరేంద్ర మోడీ గారి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది. తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రజలు వాడే తొంబై శాతం వస్తువుల పై, నిత్యావసరాల పై పన్నులు తగ్గించడం స్వాతంత్ర్య భారత చరిత్రలో ఇదే తొలిసారి అని ఆ ఘనత ప్రధాని నరేంద్ర మోడీ గారికి దక్కుతుంది అని తెలిపారు. జీఎస్టీ 28,18,12,5 శాతం స్లాబులను రద్దు చేసి వాటి స్థానంలో రెండే రెండు స్లాబులను ప్రవేశ పెట్టి సామాన్య ప్రజలకు ఊరట కలిగించే విధంగా సంస్కరణలు అమలు చేయడం జరిగింది అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుండా సురేష్, బూత్ కమిటీ అధ్యక్షులు సిరిపాటి విశాల్, కిన్నెర రాజ్ కుమార్,ఊర శివ,పురాణ మహేష్,గంధం యాకయ్య,గంధం భాధల్,గంధం శ్రీరాములు, కిన్నెర సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ లో అన్నదాన వితరణ కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో వినాయక మండపం వద్ద సీఐ మద్ది మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఇబ్రహీంపట్నం కేపివి రాజు హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం జర్నలిస్టుల తో పాటు, ఎస్సైలు నాగరాజు, చందర్ సింగ్ తోపాటు కానిస్టేబుల్ హొంగార్డ్ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ కేపీవి రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక ద్వారా మానసిక ప్రశాంతత పొందుతారని, యువత కూడా చెడు అలవాట్లకు పోకుండా, భక్తి మార్గం తో పాటు జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలంటే చెడు అలవాట్లు వీడి మంచి మార్గంలో వెళ్లాలని, యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఇలాంటి అన్నదాన వితరణ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు మనిషి జీవితంలో ఎంతో తృప్తినిస్తాయని కొనియాడారు.

# ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కప్పపహాడ్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అథితిగా హజరైన వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ మాట్లాడుతూ విగ్నేశ్వర కన్నుల పండుగను ఆనందంగా గణపతి నవరాత్రులు నిత్య నూతనంగా నిష్ట నమ్రతతో మనకు విగ్నేశ్వరుని ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుతూ, యూత్ కమిటీ సభ్యులను అభినందించారు. యూత్ కమిటీ సభ్యులు జరిపిన పూజా ఉత్సవంలో ఆ విఘ్నేశ్వరునికి నచ్చిన మెచ్చిన ఉండ్రాళ్ళు కుడుములు పెట్టి సంతోషపెట్టిన పత్రి ఫలాలతో పూజించి, శుక్రవారం మనకు ప్రసాదాలై పరమాన్నం విందు భోజనం భుజించమన్నారు. నవరాత్రి ఉత్సవాల చివరి రోజు లడ్డు వేలం పాట వేశారు. ఈ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పల్లపు రమేష్ ఆధ్వర్యంలో నిర్వంచారు. పెద్ద లడ్డు ను 50 వేలకు పల్లపు వెంకటేష్ కైవసం చేసున్నారు. చిన్న లడ్డు ను 36 వేలకు పల్లపు పరమేష్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పల్లపు హన్మంత్, పల్లపు గణేష్, పల్లపు తిరుమల్లేష్, పల్లపు శేఖర్, పల్లపు శివ, పల్లపు విష్ణు కుమార్, పల్లపు మహేంధర్, పల్లపు రవీందర్, పల్లపు పాండు, పల్లపు ధనంజయ్య, పల్లపు బీరప్ప తదితరులు పాల్గొన్నారు.



# సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి లో పాల్గొన్న అడ్వకేట్ చంద్రశేఖర్

మనసాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలునల్లగొండ జిల్లా అనుమల మండలంలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలో టైం స్కూల్లో నిర్వహించినటువంటి అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని అడ్వకేట్ కే చంద్రశేఖర్ ఈ కార్యక్రమం లో పాల్గొన్న గడ్డం రమణయ్య మాట్లాడుతూ శిష్యుల శ్రేయస్సు కోరి ఏ స్వార్ధం లేకుండా నిస్వార్ధంగా విద్యార్థుల భవిష్యత్తు బంగారుబాటలో నడిచేలా ప్రతి గురువు కి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు అన్నారు అమీర్అలి మాట్లాడుతూ ఈరోజు నావంతు భాధ్యతగా సమాజసేవ చేయ్యాలనే ఆలోచన రావడానికి కారణం మా గురువులు నేర్పిన క్రమశిక్షణ విలువలు కూడ ఒక భాగమే ఎందరో మహానుభావులు అందరికి వందనాలు అని అన్నారు ఈ కార్యక్రమం లో అన్వరొద్దిన్ గౌస్ బాబ, బలరాం, యూసుఫ్ ,మైనుద్దిన్ తదితరులు పాల్గొన్నారు

# వృద్ధాశ్రమం లో ఘనంగా జన్మదినం వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి నల్గొండ జిల్లామిర్యాలగూడ పట్టణంలో ఆవంతీపురం వృద్ధాశ్రమంలో పేరూరు గ్రామ వాస్తవ్యులు షరిఫ్ పుట్టినరోజు పురస్కరించుకుని అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృమూర్తులకి భోజనం ఏర్పాటు చేసి వారితోపాటు కలిసి భోజనం చేయడం జరిగింది ఈకార్యక్రమంలో పాల్గొన్న మేధ ఫౌండేషన్ చైర్మన్ వేణుగోపాలచారి మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా తన వృత్తి పట్ల నిబద్ధతతో ఎందరో శిష్యుల అభిమానం పొందిన ఉపాధ్యాయులు షరిఫ్ పుట్టినరోజు తన వృద్దాశ్రమంలోని మాతృమూర్తులకి భోజనం అందించి వారి దీవెనలు ఆశీస్సులు పొందటం స్ఫూర్తిదాయకం అని అన్నారు ఉపాధ్యాయులు షరిఫ్ మాట్లాడుతూ అమ్మ నాన్న కోల్పోయిన వారికి వాళ్ళ విలువ తెలుస్తుంది అందరూ ఉండి కూడా వృద్దాశ్రమంలో గడపటం అంటే చాల భాదకరం మనం వారికోసం కొంత సమయం కేటాయించి వాళ్ళలో మానసిక ధైర్యం సంతోషం కలిగించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్అలి ఫౌండేషన్ చైర్మన్ సభ్యులు సత్తార్ ఖాధర్ జాని పోగుల సందిప్ విష్ణుచారి రఘు పాల్గొన్నారు.



# వ్యాయామంతో ఆరోగ్యానికి ఎంతో మేలు...

మన సాక్షి గొంతుక/ తొర్రూర్ ఆగస్టు 5.ప్రతిరోజు వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు అని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు శ్రీకాంత్ చార్యులు తెలిపారు, శుక్రవారం యూనిటీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలవారీగా అందించే విజేతలకు ఆ సంఘం అధ్యక్షుడు గుర్రం వెంకన్న ఆధ్వర్యంలో దాత జోర్రిగల ఉపేందర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధైనందిన జీవితంలో వాకింగ్ తో పాటు యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. యూనిటీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యం వాకింగ్ చేసే వారికి బహుమతులు అందజేయడం వల్ల పోటీ తత్వం పెరిగి వాకింగ్ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు దీంతో పాటు మరెన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంబాబు, కోశాధికారి యాకన్న, వీరస్వామి వెంకటేశ్వర్లు వెంకన్న ఐలయ్య తదితరులు ఉన్నారు.



## మిలాద్ ఉన్ నబీ పండుగకు హాజరైన మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని శంభునిపేట లో గల హజ్రత్ సయ్యద్ రోషిని షహీద్ దర్గా వద్ద మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.అనంతరం ఉత్సవాల సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి మరియు నిర్వాహకులు సారయ్యని శాలువతో సన్మానించారు.అనంతరం శంభునిపేట సెంటర్లో ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు సయ్యద్ ఆరిఫ్, తన్వీర్ ఇతర ముస్లిం పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన కార్యక్రమం పర్యవేక్షించిన ఎసిపి,సీఐ,ఎస్ఐలు మరియు కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):గీసుకొండ మండలం గొర్రెకుంట కట్టమల్లన్న చెరువులో వినాయక నిమజ్జనాన్ని పర్యవేక్షించిన ఏసిపి వెంకటేష్,గీసుకొండ సిఐ మహేందర్,ఎస్సైలు అనిల్ కుమార్,రోహిత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి కొమరారెడ్డి,ఎలగొండ ప్రవీణ్,గోదాసి చిన్న,గాజు రాకేష్,జానీ,సంపత్,నవీన్,చిన్న గుడి చైర్మన్ గాజు శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రులు ముగించుకొని



మన //సాక్షి//గొంతుక //గోదావరిఖనిలో రామగుండం పారిశ్రామిక ప్రాంతం గణేష్ నిమజ్జనం నవరాత్రులు ముగించుకొని శుక్రవారం మధ్యాహ్నం నుండి గోదావరి బ్రిడ్జి మీద నుండి పెద్దపెద్ద వినాయకులు క్రేన్ ద్వారా ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బంది లేకుండా ఒకరోజు ముందే నిమజ్జనం సమావేశమై జాగ్రత్తలు పోలీస్ శాఖ ప్రజా నిధులు మరి ముఖ్యంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ రెవెన్యూ వివిధ శాఖలవారు నిమజ్జనం లోనికి నిమగ్నమై ఎంతో బంధవస్తుగా భారీ క్రేన్ల ద్వారా నిమజ్జనం చేసినారు చిన్న నాయకులకు ప్లాట్ఫారంఏర్పాటు చేసి దాని పైన పెట్టి నిమజ్జనం ఎంతో భక్తులకు సౌకర్యము ఏర్పాటు చేసినారు ప్రాంతము ప్రజలు నిమజ్జనం గురించి చూడడానికి పెద్ద ఎత్తున తరలివచ్చినారు గోదావరి బ్రిడ్జి వీటి నుండి నిమజ్జనం చేసే నాయకులను చూసి ఎంతో సంతోషం ఆనందపడ్డారు



# మదురాపురం గణపతి నిమజ్జనం వైభవంగా

### 12 లక్షల 1116 రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్న అభిజిత్ రెడ్డి

చౌలపల్లి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా లడ్డు అందజేత



మదురాపురం గ్రామంలో రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో గణపతి నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా లడ్డు వేలంపాటలు నిర్వహించగా కాంగ్రెస్ నాయకుడు లక్నాపురం అమర్నాథ్ రెడ్డి కుమారుడు అభిజిత్ రెడ్డి 12 లక్షల 1116 రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు. నిమజ్జనానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి లడ్డును భక్తుడికి అందజేశారు.గణపతి ఉత్సవాలు ప్రతి గ్రామంలో భక్తిశ్రద్ధలతో జరగడం ఆనందకరమని, వినాయకుడి ఆశీస్సులు షాద్నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ప్రతాప్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఆయనను రెడ్డి సేవాసమితి సభ్యులు శాలువాతో సత్కరించారు.లడ్డును కైవసం చేసుకున్న అభిజిత్ రెడ్డిని కూడా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సేవాసమితి సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.